# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## ఔషధ నియంత్రణ పరిపాలన

డైరెక్టర్ జనరల్ వారి కార్యాలయము
ఔషధములు మరియు కాపీరైట్స్
ఔషధ నియంత్రణ పరిపాలన,
D.No,.25-16-116/1B,
1వ అంతస్తు, గౌతమ్స్ హీరో షోరూమ్ వెనకాల,
చుట్టుగుంట,గుంటూరు – 522 004,

## పబ్లిక్ నోటీసు

**విషయం:** M/s. DePuy International Ltd., U.K.( ప్రస్తుతం M/s. Johnson & Johnsons Pvt. Ltd.,) వారిచే తయారు చేయబడిన లోప భరితమైన ASR Hip Implants విషయమై సదురు పేషెంట్స్ కు ఇవ్వవలసిన నష్ట పరిహారం నిర్ణయించడం కొరకై " రాష్ట్ర స్థాయి కమిటీ" నియామకం – గురించి.

****

M/s. DePuy International Ltd., U.K.( ప్రస్తుతం M/s. Johnson & Johnsons Pvt. Ltd.,) వారిచే తయారు చేయబడిన మరియు M/s. DePuy International Ltd., ముంబాయి ( ప్రస్తుతం M/s. Johnson & Johnsons Pvt. Ltd.,) వారిచే దిగుమతి చేసుకొనబడిన, లోప భరితమైన ASR Hip Implants విషయమై పరిశీలించి, నివేదికను ఇవ్వడం కొరకై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు ఒక ఉన్నత స్థాయి నిపుణులు కమిటీని నియమించడం జరిగినది.

సదురు కమిటీ, భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు తన నివేదికను ఇవ్వడమైనది. భారత ప్రభుత్వము కొన్ని సవరణలతో ఆ నివేదికను అంగీకరించారు ( ఆ నివేదికను **"www.cdsco.nic.in"** website నందు పొందుపరిచినారు). ఆ కమిటీ యొక్క నివేదికలో ముఖ్యమైన సిఫార్సు – పేషెంట్స్ కు ఇవ్వవలసిన సరైన నష్ట పరిహారాన్ని నిర్ణయించడానికై ఒక కేంద్ర నిపుణుల కమిటీ మరియు ఒక రాష్ట్ర స్థాయి కమిటీ నియామకం. తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ వారి నేతృత్వంలో ఒక రాష్ట్ర స్థాయి కమిటీ లో ఇద్దరు ఎముకల వ్యాధి నిపుణులు, ఒక రేడియాలజి నిపుణులు మరియు ఒక అసిస్టెంట్ డ్రగ్స్ కంట్రోలర్, CDSCO, భారత ప్రభుత్వము వారు సభ్యులుగా నియమింపబడినారు.

కావున సదురు లోప భరితమైన ASR Hip Implants అమర్చడం వలన నష్టపోయినటువంటి పేషెంట్స్ "రాష్ట్ర స్థాయి కమిటీ" కి పరిహారం పొందడం కోసం తమ వినతులను నిర్దేశించిన అప్లికేషన్ ఫారంలో ఈ క్రింది చిరునామా లేదా E- mail కి సమర్పించవలసినదిగా కోరుచున్నాము. మరింత సమాచారము కొరకు ఈ క్రింద ఇచ్చిన E- mail లేదా ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించగలరు.

డైరెక్టర్ జనరల్
ఔషధములు మరియు కాపీరైట్స్
ఔషధ నియంత్రణ పరిపాలన
D.No,.25-16-116/1B
1వ అంతస్తు, గౌతమ్స్ హీరో షోరూమ్ వెనకాల
చుట్టుగుంట, గుంటూరు- 522 004
E-mail: dgapdca@gmail.com & Ph.No. 0863-2339246

cont...Pg.2

నష్టపరిహారం పొందడానికై అప్లికేషన్ ఫారంను డిపార్టుమెంటు website **"dca.ap.nic.in"** నందు పొందుపరచడమైనది.

నష్టపరిహారం పొందడానికై పేషెంట్స్ కేంద్ర నిపుణుల కమిటీకి కూడా తమ వినతులను ఇవ్వదలచిన పక్షంలో ఈ క్రింది ఇచ్చిన చిరునామా, E-Mail లో లేదా ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించగలరు.

CDSCO (H.Q),
FDA భవన, కోట్ల రోడ్,
న్యూఢిల్లీ – 110 002,
PhNo. 011-23216367, 23216315,
E-Mail: legalcell@cdsco.nic.in

ఇట్లు

డైరెక్టర్ జనరల్
ఔషధములు & కాపీరైట్స్
ఔషధ నియంత్రణ పరిపాలన
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము